
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 45 | సోమవారం 22 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-






# మోదీ రికార్డు

- మోదీ సరికొత్త రికార్డు..
- ప్రభుత్వాధినేతగా 8,931 రోజులు పూర్తి
- అటు సీఎంగా, ఇటు ప్రధానిగా మోదీ ఈ ఘనత దక్కించుకున్నాడు.
- 24 ఏళ్లకు పైగా రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాధినేతగా, అది కూడా మధ్యలో ఎలాంటి విరామం లేకుండా కొనసాగి మోదీ రికార్డు నెలకొల్పాడు
- ప్రధాని మోదీ తొలిసారిగా 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు

*తన రాజకీయ జీవితంలో ప్రధాని మోదీ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. 8,931 రోజుల పాటు (గుజరాత్ సీఎం పదవీకాలం సహా) ఎలాంటి విరామం లేకుండా దేశంలో సుదీర్ఘకాలం ప్రభుత్వ అధిపతిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. ఇప్పటి వరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న ఈ రికార్డును మోదీ అధిగమించారు. చామ్లింగ్ సిక్కిం ప్రభుత్వ అధిపతి (ముఖ్యమంత్రి)గా 8,930 రోజులు పనిచేశారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ 2014లో ప్రధానమంత్రి అయ్యే వరకు ఆ పదవిలో ఉన్నారు. అప్పటినుంచి నేటి వరకు ప్రధానిగా కొనసాగుతున్నారు.*

### మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి

# గేమ్ ఛేంజర్



- ఉక్కు కర్మాగారం రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు
- మొత్తం 5,465 ఎకరాల్లో రెండు దశల్లో ప్రాజెక్టు సాకారం
- స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరణ



### మమత కంచుకోట..


## ఒకప్పుడు కాంగ్రెస్‌దే హవా!

- ఈ క్రమంలోనే భవానీపూర్ నియోజకవర్గం అందరి దృష్టి ఆకర్షిస్తోంది
- స్వాతంత్ర్యం అనంతరం దశాబ్దాలపాటు ఇక్కడ హస్తం పార్టీ నేతలదే పైచేయి.
- బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిద్ధార్థ శంకర్ రే.. భవానీపూర్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలుపొందారు.

### భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా

# అమరావతి

- ఏఐ, క్వాంటం వ్యాలీపై ఫోకస్: సీఎం చంద్రబాబు
- ద ఫ్యూచర్ ఆఫ్ ఎడ్యుకేటింగ్ అనే అంశంపై ప్రసంగించిన సీఎం
- విభజన కంటే దారుణంగా వైసిపి హయాంలో రాష్ట్ర పరిస్థితి
- ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో వివిధ అంశాలపై మాట్లాడిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

అమరావతి భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్నాలజీని అనుసంధానించి అమరావతిని స్మార్ట్, బ్లూ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో జరిగిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026, ట్రాన్స్‌ఫార్మింగ్ ఏఐ' సదస్సులో చంద్రబాబు పాల్గొన్నారు. సదస్సులో 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎడ్యుకేటింగ్' అనే అంశంపై సీఎం తన అభిప్రాయాలను వెల్లడించారు. సమ్మిట్‌లో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దటంలో చంద్రబాబు విజన్‌ను ప్రెజెంట్ చేశారు. అలాగే సమ్మిట్‌లో హైదరాబాద్‌ను హైటెక్ సిటీగా మలిచిన తీరుపై వీడియో - మిగతా3లో

## ఓటర్లకు ఆ సౌకర్యాలు ఉండాలి



- అసెంబ్లీ ఎన్నికల వేళ ఈసీ కీలక ప్రకటన
- ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు
- ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల
- అవగాహన కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే రకమైన నాలుగు ఓటరు సౌకర్యాల పోస్టర్‌లను ప్రదర్శించాలి



## జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన

- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు
- జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన
- జైళ్లలో రద్దీ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదిక ఇవ్వాలన్న సుప్రీంకోర్టు
- అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

# అమరావతి పనుల స్పీడుకు బ్రేక్

- కీలక దశలో అయోమయం
- 20 నెలల్లో ముగ్గురు సిఆర్డిఏ కమిషనర్ల బదిలీ
- అమరావతి నిర్మాణ పనులపై తీవ్ర ప్రభావం

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణ పనుల స్పీడుకు కొంత బ్రేక్ పడే అవకాశం ఉంది. పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం చెబుతున్నా ఆయన స్పీడును అధికారులు అందుకోలేక పోతున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో సిఆర్డిఎ కమిషనర్లను బదిలీ చేయాల్సి వస్తోందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాట. కీలకదశలో ఉన్న సమయంలో సిఆర్డిఎ కమిషనర్ల మార్పు చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ విభాగంలోనూ జరగనన్ని మార్పులు సీఆర్డీఏలో చేశారు. అత్యంత కీలకమైన రాజధాని విషయంలో ఇలా వరుసగా మార్చుకుంటూపోతే అభివృద్ధిపై ప్రభావం పడుతుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. కొత్తగా వచ్చే అధికారి అర్ధం చేసుకొని పూర్తిస్థాయిలో పనిలో దిగేందుకు కొంత సమయం - మిగతా3లో





## ట్రంప్ నుంచి గ్రీన్‌లాండ్‌ను కాపాడుతాం

- ఈయూ పిలవగానే వెళ్లడానికి మేం రెడీ : ఇరాన్
- ఈయూ పిలిస్తే, గ్రీన్‌లాండ్‌ను కాపాడేందుకు వెళ్తాం
- గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేని పరిస్థితి వస్తే, మమ్మల్ని పిలవండి
- డియాగో గార్షియాపై మిస్సైల్ ఎటాక్‌తో మాకు సంబంధం లేదు
- ఇరాన్ సైన్యం కీలక ప్రకటన

# మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్

ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఉక్కు కర్మాగారం రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. మొత్తం 5,465 ఎకరాల్లో రెండు దశల్లో సాకారం కానున్న ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి జిల్లా రూపురేఖలే మారిపోతాయని తెలిపారు. అదే విధంగా రేపు రాజయ్యపేటలో జరిగే స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా మంత్రులు వివరించారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చిందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పష్టం చేశారు.

**ఉత్తరాంధ్రకు మరో మణిహారం**

ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారని తెలిపారు. మొత్తం 1.05 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోందని 2029 కల్లా పూర్తి కానుందని వివరించారు. జూన్?లో భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి సర్వీసులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారని ఎంపీ కలిశెట్టి తెలిపారు. గత వైఎస్సార్సీపీ పాలనలో ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్ నిలిచిపోయాడని దుయ్యబట్టారు. జగన్ కన్నతల్లిపైనే సొంత పత్రికలో తప్పుగా మాట్లాడించి వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. సమాజం పట్ల, తల్లి, చెల్లి పట్ల కనికరం లేనివాడు నాయకుడిగా ఎలా రాణిస్తాడని నిలదీశారు.

రాష్ట్ర ఆడబిడ్డకు అన్యాయం జరిగితే అండగా నిలిచే బాధ్యత తెలుగుదేశం పార్టీదని ఎంపీ కలిశెట్టి పేర్కొన్నారు. విజయమ్మ అయినా మరే ఇతర మహిళ అయినా న్యాయం కావాలంటే అండగా నిలబడతామని తేల్చి చెప్పారు. స్వామివారి లడ్డూను అపవిత్రం చేసి జగన్ మహాపాపం చేశాడని ఆరోపించారు.



జగన్ లాంటివాడు సమాజానికి ప్రమాదమని, సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కలిశెట్టి వ్యాఖ్యానించారు.

"ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారు. గత వైఎస్సార్సీపీ పాలనలో ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్గా భవిష్యత్తులో నిలవబోతుంది"

"దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చింది. ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారు. దాదాపు రూ. 1.5 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోంది. 2029వ సంవత్సరానికి ఈ ప్రాజెక్టు పూర్తి కానుంది"

**యువతకు ఉద్యోగావకాశాలు**

దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ను సీఎం చంద్రబాబు అనకాపల్లి జిల్లాలో రేపు ప్రారంభిస్తారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సుమారు లక్షా 35 వేల 964 కోట్ల వ్యయంతో నిర్మాణం కానున్న ఈ స్టీల్ ప్లాంట్ దేశంలోనే అతిపెద్దదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్ష మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. విశాఖ త్వరలోనే వాణిజ్య నగరంగా మారుతుందని పెట్టుబడులు, పరిశ్రమలు భారీగా తరలివస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో సహా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరుకానునుండటం విశేషం.

# రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు

## 22-ఏ నిషేధిత జాబితా నుంచి ఏపీఐఐసీ భూములు తొలగింపు

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి బూస్టింగ్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపుల్లో అడ్డంకిగా మారిన కీలక అంశాన్ని ప్రభుత్వం తొలగించింది. 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న ఏపీఐఐసీ భూములను ఆ జాబితా నుంచి తొలగింపునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు పరిహారం చెల్లించిన అనంతరం ఏపీఐఐసీ చేతిలో ప్రభుత్వ భూములు, డీకెటీ భూములును నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఎలాంటి అభ్యంతరాలు లేని 70 వేల ఎకరాల ఏపీఐఐసీ భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి అనుమతించింది.

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఏపీఐఐసీ స్వాధీనంలో ఉన్న మొత్తం 51,603.46 ఎకరాల భూముల మ్యుటేషన్కు ప్రభుత్వం అనుమతించింది. వీటిలో 32,723ఎకరాల ప్రభుత్వ భూములు, 12 వేల 99 ఎకరాల డీకెటీ భూములు, 6,780 ఎకరాల పట్టా భూములు ఉండగా వీటి మ్యుటేషన్?కు అనుమతించారు. రెవెన్యూ రికార్డులు, లేదా వెబ్ల్యాండ్లో ఏపీఐఐసీ పేరు మీద భూములను మార్చాలని ఆదేశించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సబ్ రిజిస్ట్రార్?ల ద్వారా నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

**నిషేధిత ఆస్తుల జాబితా**

పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ కేటాయించిన 70 వేల ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఏ కింద 'నిషేధిత ఆస్తుల జాబితా'లో ఉన్నాయి. వీటివల్ల ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తున్న వారు వారి ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోతున్నారు. అలాగే, అధికారికంగా భూ కొనుగోలు లేదా లీజు ఒప్పందాలు చేసుకోవడానికి వీలు పడకపోవడంతో పాటు, పరిశ్రమల నిర్మాణం పూర్తయ్యాక కూడా యాజమాన్య హక్కులపై అనిశ్చితి నెలకొంటోంది. ఈ సాంకేతిక ఇబ్బందుల వల్ల రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం బాగా ఆలస్యమై, పెట్టుబడులు రావడం, స్థానికులకు ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారింది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకుగాను ఏపీఐఐసీ భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించాలని ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అందుభాగంగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో పారిశ్రామికవేత్తలకు లైన్ క్లియర్ అవ్వడమే కాకుండా, బ్యాంకుల్లో లోన్లు తెచ్చుకుని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి వీలవుతుంది.

**లక్షన్నర ఎకరాలకు మోక్షం!**

మరోవైపు దేవుడి భూముల్లో 1.5 లక్షల ఎకరాల పేదల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను త్వరలోనే ప్రభుత్వం చేపట్టనుంది. ఈ మేరకు కసరత్తు చేస్తోంది. 2011లో దేవాదాయ శాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో చేర్చే కార్యక్రమంలో ఇతరులకు చెందిన భూములను కూడా ఇందులోకి చేర్చారు. దీంతో యాజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆ భూముల తమవంటూ సంబంధిత పత్రాలతో ఎంతోమంది భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వాటికి ఎన్?వోసీ (నిరభ్యంతర ధ్రువపత్రం) జారీ చేసేందుకు అధికారలు అలసత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ అంశంపై ఆరా తీయగా 1.5 లక్షల ఎకరాలకు పైనే ఉన్నాయని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలోని మఠాలు, దేవాలయాల, ఇతర సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కలిపి మొత్తంగా 27,748 ఉన్నాయి. ఈ సంస్థలకు వ్యవసాయ భూమి, గుట్టలు, కొండలు తదితరాలతో కలిపి 4.67 లక్షల ఎకరాల భూమిని కలిగి ఉన్నాయి. ఇందులో వ్యవసాయేతర భూముల విషయానికి వస్తే 9.05 లక్షల చదరపు గజాలు ఉందని నిర్ధారించారు.

# 'అద్దంకి'లో శరవేగంగా అభివృద్ధి పనులు - స్థానికుల హర్షం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. అన్ని జిల్లాలా సమగ్రఅభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులోభాగంగా ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలో అభివృద్ధి పనులలో వేగం పుంజుకుంది. తారు, సిమెంటు రోడ్లు, డ్రైన్ల కాలువలు, సామాజిక భవనాలు, జలజీవన్ పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి నియోజకవర్గంలో బీటీ రోడ్లకు సుమారు 20 కోట్ల రూపాయలు, సింమెంట్ రోడ్లు, సైడ్ కాలువలకు సుమారు రూ.20 కోట్లు, సామాజిక భవనాలు తదితరాలకు రూ.15 కోట్లు ఖర్చు పెట్టారు. నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పనిచేస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

అద్దంకి మండలంలోని శ్రీరామ్ నగర్ నుంచి పార్వతిపురం వరకు బీటీ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కోటికలపూడి నుంచి తిమ్మారెడ్డి పాలెం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారుల నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్డు పనులు త్వరగతిన పూర్తి చేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంది.

చురుకుగా అభివృద్ధి పనులు

అద్దంకి మండలం శాంతినగర్ (నామ్ రహదారి) నుంచి మైలవరం వరకు 10 కి.మీ బీటీ రోడ్డుకు రూ.5 కోట్లు, శ్రీరామ్ నగర్ నుంచి పార్వతీపురం 3.2 కి.మీ బీటీ రోడ్డుకు రూ.1.50 లక్షలు, కోటికలపూడి నుంచి తిమ్మారెడ్డి పాలెం వరకు 2.9 కి.మీ రోడ్డుకు రూ.1.50 లక్షలు, తిమ్మాయపాలెం నుంచి రామాయపాలెం వరకు 1.2 కి.మీ బీటీ రోడ్డుకు రూ.80 లక్షలు, బల్లికురవ మండలం వైదన నుంచి చెన్నుపల్లి వరకు 7 కి.మీ రోడ్డుకు రూ.3.75 లక్షలు, కొప్పెరప్పాడు నామ్ రహదారి నుంచి వెలమవారిపాలెం వరకు 9 కి.మీ రోడ్డుకు రూ.4.75 లక్షలు ఖర్చు చేశారు.



అభివృద్ధి పనులకు కోట్ల రుపాయలు

అదేవిధంగా కొరిశపాడు మండలం తిమ్మనపాలెం నుంచి యర్రబాలెం వరకు 2.6 కి.మీ బీటీ రోడ్డుకు రూ.1.20 లక్షలు, మేదరమెట్ల నుంచి తమ్మవరం వరకు 3 కి.మీ రోడ్డుకు రూ.1.44 లక్షలు, కుర్రవాణిపాలెం నుంచి కె.తక్కెళ్లపాడు 1 కి.మీ రోడ్డుకు రూ.0.40 లక్షలు ఖర్చు చేశారు. మిగిలిన మండలాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నియోజక వర్గంలో గ్రామాలలోని సిమెంటు రోడ్లు, సైడ్ కాలువలకు ఇప్పటి వరకు సుమారు 15 నుంచి 20 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా నియోజకవర్గ స్థాయిలో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అద్దంకి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో వేగం పుంజుకుంది. తారు, సిమెంటు రోడ్లు, డ్రైన్ల కాలువలు, సైడ్ కాలువలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న గొట్టిపాటి ఇప్పుడు మంత్రి అయ్యారు. నియోజకవర్గంలో అన్ని పనులను సక్రమంగా చేస్తున్నారు."

విద్యార్థులకు 10వేల సైకిళ్లు : మరోవైపు అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు దాతల సహకారంతో 10వేల సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. దివ్యాంగులకు సుమారు 150 మందికి ట్రై స్కూటీలను మంత్రి పంపిణీ చేశారు. నియోజకవర్గ అభివృద్దే ప్రధాన అజెండాగా మంత్రి గొట్టిపాటి ముందుకు సాగుతున్నారు.

## భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

ప్రదర్శించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చేందుకు ప్రణాళికలు చేస్తున్నారంటూ ప్రజెంటేషన్లో తెలిపారు. 1995 నుంచి హైటెక్ సిటీ నిర్మాణం, జీనోమ్ వ్యాలీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీల రాక లాంటి అంశాలను వీడియోలో ప్రస్తావించారు. ప్రస్తుతం క్వాంటం వ్యాలీ, ఏఐ పై ఏపీ ఫోకస్ పెట్టిందంటూ ప్రజెంటేషన్?లో పేర్కొన్నారు.

**పారిశ్రామిక రాష్ట్రంగా ఏపీ**

అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఉన్న ఉమ్మడి ఏపీని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. నాలెడ్జి ఎకానమీదే భవిష్యత్తు అని ఆలోచన చేసి టెక్నాలజీని ప్రోత్సహించి ఐటీని అందిపుచ్చుకున్నామని చెప్పారు. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్ నిర్మాణం చేశామని, మూడు దశాబ్దాలుగా ఆ ఫలితాలను ప్రత్యక్షంగా చూస్తున్నామని దీనిలో భాగంగానే ఐఎస్?బీని కూడా అందిపుచ్చుకున్నామని వెల్లడించారు.

రాజకీయ కారణాల వల్ల ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల తెలుగు ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచాయని గుర్తుచేశారు. 2024లో మళ్లీ ఏపీలో మేం అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీ అంతా సర్వనాశనం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాండ్ పోయింది, వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయన్నారు. విభజన కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదిలోగా పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.

**అభివృద్ధి కోసం ప్రోగ్రెసివ్ నిర్ణయాలు**

ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే పరిస్థితికి వచ్చిందని, కూటమిగా మళ్లీ కొన్ని ప్రోగ్రెసివ్ నిర్ణయాలు తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లాంటి కీలకమైన నిర్ణయాలు వేగంగా తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం పెట్టుబడుల్ని ఆకర్షించటంలో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. ఇప్పుడు క్వాంటం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్స్ లాంటివే భవిష్యత్ టెక్నాలజీలు అని స్పష్టం చేశారు. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ సిటీలను ఏపీలో నిర్మిస్తున్నామని విద్యుత్ సంస్కరణలూ తీసుకువస్తున్నామని వెల్లడించారు.

**గ్రీన్ ఇంధన తయారీలో ఏపీ అగ్రస్థానం**

గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా లాంటివి విద్యుత్ రంగాన్ని శాసిస్తాయన్న చంద్రబాబు సుస్థిర విద్యుత్ ఉత్పాదనతో విద్యుత్ ఛార్జీలు కూడా పెంచాల్సిన అవసరం రాబోదన్నారు. ఇంధనాలు, విద్యుత్ లాంటి వాటి వ్యయం ఎంత తక్కువకు ఇస్తాం అన్నదే ఇప్పుడు అతిపెద్ద సవాలు అని చెప్పారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం ప్రపంచం అంతా పడిందని ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ కీలకంగా మారిందని వెల్లడించారు. దక్షిణ భారత్?లోనే గ్రీన్ ఇంధన తయారీలో ఏపీ అగ్రస్థానంలో ఉంటుందని స్పష్టం చేశారు. తిరుమల లాంటి పుణ్యక్షేత్రాల్లో ఏఐ టెక్నాలజీ ద్వారా దర్శనాల ఎఫీషియన్సీని 15-20 శాతం పెంచగలిగామన్నారు.

**ఏఐ టెక్నాలజీతో డాక్టర్ సేవలు**

ఆధునిక ల్యాబ్ ద్వారా ప్రసాదం తయారీలో వినియోగించే పదార్థాలను కూడా నిత్యం పరీక్షిస్తున్నామని చంద్రబాబు వివరించారు. గతంలో మాదిరి ఇప్పుడు కల్తీ నెయ్యి వాడేందుకు ఆస్కారం ఉండబోదని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం తెలుసుకునేలా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డాక్టర్ సేవలు కూడా అందబోతున్నాయని, రైతులకు ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందించబోతున్నట్లు వెల్లడించారు. పాలనలో ఇవాళ తీసుకున్న నిర్ణయాలన్నీ రేపటికి చరిత్ర అవుతాయని చంద్రబాబు చెప్పారు. యుద్ధం తర్వాత మనల్ని మనం చాలా సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏపీలో మూడు రీజియన్లుగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు.

## అమరావతి పనుల స్పీడుకు బ్రేక్

-మొదటిపేజీ తరువాయి

పడుతుందని చెబుతున్నారు. సీఆర్డీఏకు కొత్తగా వచ్చిన విజయరామరాజు నాలుగో కమిషనర్ కావడం విశేషం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి వివేక్ యాదవ్ కమిషనర్ గా ఉన్నారు. అనంతరం ఆయనస్థానంలో కాటంనేని భాస్కర్ ను నియమించారు. అయితే వివిధ కారణాలతో తక్కువ సమయంలోనే అతన్ని బదిలీచేసి కన్నబాబును నియమించారు. ఏడాది తర్వాత ఆయన్ను కూడా బదిలీ చేయడం పెద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. సీఆర్డీఏ కమిషనర్ కు రైతు జెఏసి మధ్య పొగడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కన్నబాబు స్తానంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గా ఉన్న విజయరామరాజును నియమించిన విషయం తెలిసిందే. కొత్త ప్రాజెక్తులన్ని పట్టలెక్కాలంటే సమన్వయం ఎంతో అవసరం అని చెబుతున్నారు.

## రాష్ట్ర పండుగగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**రాజమండ్రిలో రాష్ట్ర స్థాయి జయంతి**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

**అమరావతి :** కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని నిర్ణయించడంపై సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి... శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు.



ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నారన్నారు. సోమవారం రాజమండ్రిలో దొమ్మేటి వెంటకరెడ్డి రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాట తప్పని నాయకుడంటూ మంత్రి లోకేశ్ పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడంపై ఆ ప్రకటనలో సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# అనంతలో 23వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి
- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 22 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈనెల 23వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రెవిన్యూ క్లినిక్ నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారుమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం



పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**ఈనెల 23వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

- ఈనెల 23వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేదరోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా.

- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**అంకుశం న్యూస్ నంద్యాల్ మార్చి 22:** పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు కు చెందిన కాసుల రష్మికి రూ. 355996 లు, నందికొట్కూరు నియోజకవర్గం పగిద్యాల మండలం పాత ముచ్చుమర్రి కి చెందిన కర్నె. పార్వతికి రూ. 224656లు. నంద్యాల నియోజకవర్గం రైతు నగరం కు చెందిన మువ్వా అమరసింహారెడ్డికి రూ.237212లు, గోస్పాడు మండలం కానాలపల్లెకు చెందిన వై రామిరెడ్డికి రూ. 125000లు, పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కోరటమద్దికి చెందిన డి నాగప్రతాప్ రెడ్డికి రూ. 187723 లు. నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం చింతలపల్లె కు చెందిన కె ఎస్ ఉషారాణికి రూ. 176291లు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, సిరివెళ్ల మండలం కోటపాడుకు చెందిన జి లీలావతికి రూ. 162000లు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

పగిద్యాల మండలం లక్ష్మా పురం కు చెందిన Paluchanik నాగమ్మ కు రూ. 132250లు, గడివేముల మండలం పెసరవాయి కి చెందిన కె తులసిరామిరెడ్డికి రూ. 111000 లు, నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ కు చెందిన కె రక్షిత(మరణం) విజయ్ కుమార్ కు రూ. 86773లు, గడివేముల మండలం బిలకలగూడూరుకు చెందిన పెద్ద సంజీవ రెడ్డి కి రూ. 73814 లు. ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం, గుండంపాడు కు చెందిన వంకాయల లక్ష్మీదేవి కి రూ. 56000 లు, బనగానపల్లె నియోజకవర్గం, కోవెలకుంట్ల మండలం, బీమునిపాడుకు చెందిన గంగాల పద్మావతమ్మకు రూ. 44836 లు, పాణ్యం మండలం ఎస్. కొత్తురు కు చెందిన బుద్దగల్ల కార్తిక్ కు రూ.37114 లు, శ్రీశైలం నియోజకవర్గం, వెలుగోడు మండలం, రేగడగూడూరుకు చెందిన పెరెడ్డి వెంకటేశ్వరమ్మకు రూ. 35000లు, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ముష్టపల్లి కు చెందిన ఎం ప్రవీణ్ కుమార్ కు రూ.53734 లు, ఆళ్లగడ్డ మండలం సింగం దిన్నే కు చెందిన సుభాన్ (బాలిక)/దూదేకుల అయేషాకురూ. 37793 లు, డోన్ నియోజకవర్గం బేతంచెర్ల కు చెందిన ఎన్ సరస్వతికి రూ. 45270 లు, గోస్పాడు మండలం యాల్లూరు కు చెందిన జి. ఎర్రమళమ్మకు రూ 26084లు పాములపాడు మండలం వాణాలకు చెందిన సందేపోగు జోష్ణ కు రూ. 75300లు, పాములపాడు మండలం ఎర్రగూడూరు కు చెందిన చెల్లె లక్ష్మీదేవి కి రూ. 37551లు, నంద్యాలకు చెందిన బచ్చు రామ రత్నమ్మ కు రూ. 105618 లు, ఇలా మొత్తం 22 మంది బాధితులకు రూ.మొత్తం - 24,27,015 లక్షల చెక్కులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి, ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతలో జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం

- వచ్చే వారం అనంతపురం ప్రెస్ క్లబ్ కంటి ఆపరేషన్లు ఉచితం
- శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం
- ఈనెల 22వ తేదీ లోపుఅనంతపురం సత్య సాయి జిల్లా ల లోనిజర్నలిస్టులందరూ పేర్లు నమోదు చేసుకోండి
- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION







**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 22:** సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున జరగాల్సిన కంటి ఉచిత వైద్య శిబిరం వచ్చేవారంకు వాయిదా వేయడం జరిగిందని కొంతమంది సీనియర్ జర్నలిస్టులు విజ్ఞప్తి మేరకు వాయిదా వేయడం జరిగిందిజర్నలిస్టు మిత్రులందరికీ గమనించగలరనిఅనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. వచ్చేవారం తేదీని మరలా ప్రకటించడం జరుగుతుందని అనంతపురం ప్రెస్ క్లబ్లో కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు కంటి పరీక్షలు చేసుకోవాలన్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చ తెలిపారువర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు .ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువగా కంప్యూటర్లు చూడడం వల్ల డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు అందరూ కంటి సమస్యలు బాధపడుతున్నారని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చ వివరించారు .సత్య సాయి అనంతపురం జిల్లాలోనిఉమ్మడిఅనంతపురం జిల్లాలోని ధర్మవరం కదిరి పుట్టపర్తి పెనుకొండ మడకశిర రాప్తాడు సింగనమల కళ్యాణదుర్గం రాయదుర్గం తాడిపత్రి గుత్తి గుంతకల్ పామిడి అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈనెల 22తొమ్మిదవ తారీకు లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు .జిల్లాలోని రెండు జిల్లాల అనంత సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు ఆసక్తి కలవారు ఈనెల22 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతోఅనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరు.

రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అడ్రస్
మచ్చా రామలింగారెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక
98491521497386958666
షాకీర్ అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్
సెల్ ఫోన్ నెంబర్8074586699
విజయ రాజు కార్యదర్శి జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ
కోడిమి జర్నలిస్ట్ కాలనీ అనంతపురం సెల్ నెంబర్
9490062555

## మహేంద్రవాడలో వైయస్ఆర్సీపీ కార్యాలయాన్ని ప్రారంబించిన-మాజీ ఎమ్మెల్యేసత్తి

- వైయస్ఆర్సీపీలో చేరిన జనసేన నేత సబ్బెళ్ళ శ్రీనివాస రెడ్డి (BIG S)
- రాబోయే మన ప్రభుత్వంలో ప్రతి మంచి పని కార్యకర్తల చేతుల మీదుగానే జరుగుతుంది - మాజీ ఎమ్మెల్యే
- అనపర్తినియోజకవర్గంలో అరాచకం రాజ్యమేలుతోంది
- కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో పూర్తిగా విఫలమైంది
- జగన్ మోహన్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయి
- ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన మాజీ ఎమ్మెల్యే





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 22:**అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యాలయాన్ని అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత ఎన్నికల్లో ఎదురైన ఓటమి పార్టీ శ్రేణుల ఆత్మవిశ్వాసాన్ని ఏమాత్రం దెబ్బతీయలేదు. విశ్వాసం, ధైర్యం, నిబద్ధతతో ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల ముందుంచడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. అనపర్తి నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అనేక అక్రమాలు, మోసాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అయినప్పటికీ వైయస్ఆర్సీపీ శ్రేణులు ఎక్కడా తమ విశ్వాసాన్ని కోల్పోకుండా, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని, అలానే పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహేంద్రవాడ గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు, సోషల్ మీడియాలో జనసేన పార్టీ ఆవిర్భావం నుంచే చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి సబ్బెళ్ళ శ్రీనివాసరెడ్డి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మరియు పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గత ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన ఆయన, ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ మారారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్బెళ్ళ శ్రీనివాసరెడ్డి (BIG S)ని వ్యాపారపరంగా, ఆర్థికపరంగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అనేక ఇబ్బందులకు గురిచేశారు. తాను(సబ్బెళ్ళ శ్రీనివాసరెడ్డి (BIG S)) జనసేన పార్టీ కి వీరాభిమానినైనా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నన్ను ఎప్పుడూ కూడా ఇబ్బందులకు గురి చేయలేదు అని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనుల కంటే (PR) స్టంట్లకే ప్రాధాన్యత ఇవ్వటం. మాటలే తప్ప చేతల్లో పనులు చెయ్యలేకపోవటం, మరో 15 సంవత్సరాలు టీడీపీ, బీజేపీలకు ఊడిగం చేయాలని సంకేతాలు ఇవ్వటం పట్ల చాలా మంది జనసైనికులు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకువచ్చాయి. అదే నమ్మకంతో ఈరోజు నేను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరాను అని వెల్లడించారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు లేవు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలను అణగదొక్కే విధానాలు అవలంబిస్తోంది. తమ(కూటమి) మిత్రపక్షాల నాయకులకే రక్షణ లేకుండా పోయింది అని విమర్శించారు. అలాగే, జనసేన కార్యకర్తలు నిరాశకు గురవుతున్న పరిస్థితులు నెలకొన్నాయని, అదే నేపథ్యంలో శ్రీనివాసరెడ్డి వంటి నాయకులు పార్టీని వీడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. 2014లోనూ, 2024లోనూ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం వెనుక పవన్ కళ్యాణ్ ప్రభావం, జనసేన కార్యకర్తల అహర్నిశ శ్రమ, కాపు ఓటర్ల మద్దతు ప్రధాన పాత్ర పోషించాయని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చాక అదే కాపు సోదరులపై, అదే జనసేన కార్యకర్తలపై స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చూపుతున్న తీరే ఇప్పుడు జనసైనికులను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై పటిష్టమైన చర్యలకు శ్రీకారం-SP రాహుల్ మీనా





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఌా రాహుల్ మీనా,కొత్తపేట ఋా సుంకర మురళీ మోహన్ఉత్తర్వుల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగముగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనమునకు వచ్చే భక్తులకు రావులపాలెం రూరల్ సిఐ జష్త్ర. విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆత్రేయపురం ఎస్సై ూ.రాము, సిబ్బంది తో కలిసి హెల్మెట్ ల వినియోగం పై అవగాహన కల్పించారు. అదే విధముగా హెల్మెట్ లు లేని సుమారు 50 మంది వాహన దారులచే వాడపల్లి గ్రామానికి అప్పటికప్పుడు హెల్మెట్ లను రప్పించి, వాహనదారులచే కొనుగోలు చేయించడం జరిగింది.ప్రస్తుతం కొత్త చట్టాల ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులను పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, అదే విధముగా హెల్మెట్ ను తప్పని సరిగా ధరించాలని, తమ కోసం ఇంటి వద్ద భార్య, పిల్లలు తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని వాహనదారులకు CI I విద్యా సాగర్, SI I S రాము సూచించారు.

## బండమీదపల్లిలో సల్లాపురమ్మ పార్వేట ఉత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

కుటుంబసభ్యులతో కలిసి స్వగ్రామంలో గడిపిన ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్ రాప్తాడు మార్చి 22:** రాప్తాడు మండలం బండమీదపల్లిలో జరిగిన సల్లాపురం పార్వేట ఉత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఏటా ఉగాది సందర్భంగా సల్లాపురమ్మ అమ్మవారికి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పార్వేట ఉత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి తన కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే నసనకోటలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో కూడా కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన ఇంటి వద్ద బంధుమిత్రులకు, ఆత్మీయులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కర్ని ఆప్యాయంగా పలుకరిస్తూ గ్రామంలో సందడిగా గడిపారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు ఆయన గ్రామంలో ఉన్నారు. గ్రామంలో సొంత మనుషుల మధ్య ఇలా ఆహ్లాదంగా గడిపి చాలా రోజులైందని.. మనం ఏ స్థాయికి వెళ్లినా.. స్వగ్రామంలో మన వారి మధ్య ఉండే అనుభూతి వేరే ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలు అందరి మధ్య ఒక స్నేహపూర్వకమైన వాతావరణాన్ని, ఐక్యతను తెలియజేస్తాయన్నారు.



# ఆర్డీటీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు :మాజీమంత్రి రఘువీరారెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 22 :** పేద ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ఎన్నో సేవలు చేసిన ఆర్డీటీ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందని ఇప్పటికే జిల్లాలో జరిగిన అనేక కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నదని రాబోవు రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆర్డిటి కోసం అండగా ఉంటుందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి అన్నారు ఆర్డిటి కోసం ప్రజా సంఘాలు చేసే పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మాజీ మంత్రివర్యులు, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా రెడ్డి ని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలిసి ఆర్డీటీకి విదేశీ నిధులు వచ్చే విధంగా పోరాటం చేస్తున్న తమకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలబడాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు.కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కాకుండా అడ్డుకోవడం అన్యాయమని పార్లమెంటు సభ్యులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారితో ఆర్డీటీ సమస్య పార్లమెంటులో చర్చించే విధంగా చొరవచూపాలన్నారు.అలాగే అఖిలపక్ష కమిటీ



రాహుల్ గాంధీ గారిని కలవడానికి అవకాశం కల్పిస్తూ తమరు ఆర్డీటీని కాపాడుకోవడానికి ఉమ్మడి జిల్లాలో చేస్తున్న అఖిలపక్ష ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరారు. ఇప్పటికే అనేక ఉద్యమాలు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై చేశామని అయినప్పటికీ కనువిప్పు కలగలేదని వాపోయారు. కూటమి నాయకులు మాయ మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఆర్డీటీని కనుమరుగు చేస్తే ఈదల బతుకుల్లో మన్ను పోసిన్నట్లేనని ఆ పాపం ఊరికే పోదన్నారు. ఆర్డీటీ పరి రక్షణ ధ్యేయంగా అన్ని రాజకీయ, వామ పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆర్డీటీ అభిమానులను కలుపుకొని ఎద్దు ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.

ఆర్డీటీకి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆనాడు ఇందిరాగాంధీ చొరవతోనే అనంతపురంకు ఆర్డీటీ వచ్చిందని అఖిలపక్ష కమిటీకి రాఘువీర రెడ్డి తెలిపారు. అలాగే ఆర్డీటీ విషయం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లతూ మిమ్మల్ని రాహుల్ గాంధీతో కలిసే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆర్డీటీని కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు చేయాల్సిన బాధ్యత మీతో పాటు మాకు ఉందన్నారు.

కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు కుంటిమద్ది ఓబులేసు, సుగామంచి శ్రీనివాసులు,కోట్ల గంగాధర్,పాల్తూరు ఆనందరాజు,కేపీ రాజు, రేగుడు కొత్తూరు ఓబులేసు,దావీద్, బేడ బుడగ జంగం అంజి,టిపి రామన్న, పూసల హనుమంతు ,టీవీ రెడ్డి,మల్లెల జగదీష్, భీమ సేన్ రావు,ఆశ్రయ కృష్ణారెడ్డి, విశ్వనాథ్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం








- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి వ్యాఖ్య
- ముత్తవకుంట్లలో పండుగ వాతావరణంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం
- మొత్తం 4.10కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం
- సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే రాప్తాడు టాప్ అన్న ఎంపీ పార్థసారథి

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 22:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నదని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత అన్నారుగత 20నెలల్లో అభివృద్ధి చేయడంలో ఎక్కడా వెనుకడుగు వేయలేదని.. కానీ చేసింది చెప్పడంలో పార్టీ శ్రేణులు వెనుకబడ్డారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో 3.30కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్, 80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎంపీకి గ్రామస్థులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముత్తవకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, నెమలివరం గ్రామాలకు సంబంధించి 3.30 కోట్లతో నిర్మించిన 33/11కే.వి. విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం 5080లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ పార్టీ నాయకులు ఎంపీ పార్థసారథిని కలిసి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు కోటి రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ సబ్ స్టేషన్ రావడంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపినట్టైందన్నారు. తిరుపతిలో పని చేస్తున్న విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్ సహకారంతో మన ప్రాంతానికి కావాల్సిన ట్రాన్స్ ఫార్మర్లు, సబ్ స్టేషన్లు తీసుకొస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని.. ఒక అవగాహన రాహిత్యం ఉన్న వ్యక్తి పాలన సాగిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు చూశారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా 20ఏళ్ల వెనక్కు వెళ్లిపోయిందన్నారు. పోలవరం పూర్తికాక సాగునీటి సమస్యలు ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గాడిలో పెట్టారన్నారు. ఓ వైపు పోలవరం పూర్తి చేస్తూ ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి ఇటు మడకశిర, కుప్పం వరకు నీరు తీసుకెళ్లడం, హిందూపురంకు వెళ్లే కాలువ వెడల్పు, పేరూరు ప్రాజెక్టుకు నీరందించే కాల్వల నిర్మాణం వేగంగా సాగుతున్నాయన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు 100కోట్లు విడుదల చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం జరుగిందన్నారు. ఎంపీ నిధులు కూడా రాప్తాడుకు ఎక్కువగా ఇస్తున్నట్టు చెప్పారు. ఆరోజు అనేక కష్టాలు, పోరాటాలు చేసి అధికారంలోకి వచ్చి ఇంత అభివృద్ధి చేస్తుంటే.. దీనిని చెప్పుకోవడంలో మాత్రం వెనుకపడ్డారన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవా, ఉద్యోగాల కల్పన వంటివి ఇన్ని జరుగుతున్నా.. చెప్పుకోవడంలో విఫలమవుతున్నామన్నారు. నాయకులు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదన్నారు. తాను అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి కరుడుగట్టిన తీవ్రవాదిలా ఉంటానని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు, రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నామన్నారు. నా గెలుపులో కీలకంగా ఉన్న ముత్తవకుంట్ల పంచాయతీ అంటే ఎంతో ఇష్టమని.. ఇక్కడ ఒకే రోజు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ మండలంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు సుమారు 20కోట్లతో సి.సి. మరియు బి.టి. రోడ్లు నిర్మించామన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో శాశ్వతంగా సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించబోతున్నట్టు చెప్పారు. భానుకోట, వేపకుంట, మద్దలచెరువు, కేఎన్ పాళ్యం, శివపురం, శివపురం కొట్టాల గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్, చంద్రాచర్ల, దాదులూరు, కుర్లపల్లి, ఎగువతండా, దిగువ తండా లకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని రైతులు కోరారన్నారు. పై రెండు ప్రాంతాలతోపాటు న్యామద్దల, మన్నీల, ఆలమూరు, సోమలదొడ్డి, బండమీదపల్లి గ్రామాలలో సబ్ స్టేషన్స్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపామని.. వాటితో పాటు ట్రాన్స్ ఫార్మర్లు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇటు శ్రీ సత్యసాయి జిల్లాలోని మూడు మండలాలు, అనంతపురం జిల్లాలోని మూడు మండలాల్లో ఎప్పుడూ లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 20నెలల్లో అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. తాజాగా ఉగాది సందర్భంగా మంత్రి నారా లోకేష్ 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశారన్నారు. త్వరలోనే 10లక్షల వరకు రాష్ట్రంలో కొత్త పింఛన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంత చేస్తుంటే వీటి గురించి ప్రజలకు చెప్పడంలో కొంత నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొన్ని చోట్ల దీనిపై బలంగా ప్రచారం చేస్తున్నా.. కొందరు నాయకులు వెనుకబడ్డారన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని.. చేసింది చెప్పడంలోనే మీరు వెనుకబడుతున్నారని ఈ విషయంలో మార్పు రావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## హనుమంత వాహనంపై శ్రీరాముడి తేజసం





**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 22:**తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు.గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. అనంతరం ఉదయం 10.30 గంటల నుండి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు గజ వాహనంపై రాములవారు భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజినేత దొమ్మేటి విగ్రహావిష్కరణ లో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే వేగుళ్ళ

- అన్ని వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల సాధనకు కృషి
- త్వరలోనే బీసీల రక్షణ చట్టం


**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి:** రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శెట్టిబలిజల జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం మండపేట నియోజకవర్గం నేలటూరు గ్రామంలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ లు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ శెట్టిబలిజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం హయాంలోనే బీసీలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరుగుతుందని తెలిపారు. తమ ప్రభుత్వం త్వరలోనే బీసీ రక్షణ చట్టం తీసుకురానున్నామని వెల్లడించారు. దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యావ్యాప్తికి కృషిచేసిన దొమ్మేటి విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తోందన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందని తెలిపారు.





ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంఘీయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రి సుభాష్, ఎమ్మెల్యే జోగేశ్వరరావు, లీలాకృష్ణలను ఘనంగా సత్కరించారు.

## అమ్మాయి వివాహానికి కేంద్ర మంత్రిని ఆహ్వానించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 22:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జే=జ కన్వెన్షన్ లో ఏప్రిల్ 2 వ తేదీన జరగబోయే అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని ఢ పాణ్యం శాసనసభ్యురాలు,నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు జనార్దన్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరు కావాలని హైదరాబాద్ లో ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ కేంద్ర మంత్రివర్యులు శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మని కోరుతూ శుభలేఖను జనసేననాగుతోకలిసి అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

## పుట్టపర్తిలో 23 న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, మార్చి 23:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి పట్టణంలోఈ నెల 23న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన సీసీరోడ్డు పనులను పరిశీలించిన మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 22:** మండపేట మండలంలోని ద్వారపూడి, కేశవరం గ్రామాలలో చేపట్టిన సి.సి రోడ్ల నిర్మాణ పనులను శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు త్వరగా నిర్వహించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. మండపేట నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడమే ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండమట్ల వాసు, యరగతపు బాబ్జి, తొర్లపాటి లాజరు, చేకూరి రమేష్ రాజు, అడబాల బుల్లబ్బులు, పల్ల వీరబాబు, చింతా దొరబాబు, సలాది బాల సుబ్రహ్మణ్యం, తానింకి చంద్రశేఖర్, యాదగని గోవిందు, వర్రె వీరబాబు, డాక్టర్ నాయుడు, బొల్లి పోతురాజు, నీలపల్లి సుబ్రహ్మణ్యం, బి.దుర్గాప్రసాద్, ఎస్. శ్రీనివాసరావు, సూరిబాబు, సత్తింశెట్టి సాయి, పి. రాజు, తీగిరెడ్డి శ్రీను, ఉండమట్ల సురేష్, కంటిపూడి సుభాష్, ఉండమట్ల శ్రీనివాస్, అరిగెల మణికంఠ, గారపాటి శ్రీనివాస్, కర్రి శ్రీనివాస్, కంటిపూడి సుభాష్, లంక సూరిబాబు, గనిశెట్టి సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయి వివాహానికి యశోదా హాస్పిటల్ డాక్టర్ దశరథ రామిరెడ్డిని ఆహ్వానించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 22:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ JRC కన్వెన్షన్ లో ఏప్రిల్ 2 వ తేదీన జరగబోయే అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని ఢ పాణ్యం శాసనసభ్యురాలు, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు జనార్దన్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరు కావాలని హైదరాబాద్ లో యశోదా హాస్పిటల్ ప్రముఖ ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ దశరథ రామిరెడ్డిని కోరుతూ శుభలేఖను జనసేన నాగుతోకలిసి అందించిన అనపర్తి బిజెపి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## టీటీడీకి రూ.కోటి విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 22:** చెన్నైకు చెందిన సుబ్బారావ్ అపారల్స్ సంస్థ టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి ఆదివారం రూ.కోటి విరాళంగా అందించింది. ఈ మేరకు దాత జే.రాజా రమేష్ తిరుపతిలోని టీటీడీ అదనపు ఈవో బంగ్లాలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.